

60

# అరవై వసంతాల నా రాజకీయ ప్రస్థానం

చేగొండి వెంకట హర రామ జోగయ్య

అరవై వసంతాల

# నా రాజకీయ ప్రస్థానం


## చేగొండి వెంకట హర రామ జోగయ్య



క్రిసెంట్ పబ్లికేషన్స్

విజయవాడ

ARAVAI VASANTHAALA

# NAA RAAJAKEEYA PRASTHAANAM

*by* Chegondi Venkata Hara Rama Jogaiah

*First Edition:* November, 2015

*Copies:* 3,000

*Price:* ₹ 116

మా గురుతుల్యులు
**చేగొండి వెంకట హరరామ జోగయ్య** గారి
ఈ పుస్తకాన్ని ప్రచురించే అదృష్టం
మాకు కలిగించినందుకు వారికి
మా కృతజ్ఞతలు తెలియజేస్తూ...



**పి.వి.ఎస్. సూర్యనారాయణరాజు**
**(DTDC బాబు)**

*For Copies:*

CRESCENT PUBLICATIONS
29-25-43A, Vemuri Vari Street,
Suryarao Pet, Vijayawada - 520 002

*Printed at:*

RATNA PRINTING WORKS
Vijayawada - 520 002
Phone: 9030 663666

# అంకితం



తెలుగు చలన చిత్రసీమలో తిరుగులేని కథానాయకుడిగా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజకీయరంగంలో ఎదురులేని ప్రజానాయకుడిగా, దేశ చరిత్రపుటల్లో దేదీప్యమాన మైన వెలుగుతో లిఖితమైన పేరు **"శ్రీ నందమూరి తారక రామారావు"**. తెలుగు రాష్ట్రాన్ని పరిపాలించిన ముఖ్యమంత్రులలో అత్యంత నీతిమంతుడు. తెలుగువారి ఆత్మ గౌరవాన్ని జాతీయ, అంతర్జాతీయ స్థాయిల్లో సమున్నతంగా నిలిపిన ఆదర్శ నేత. బడుగు, పేదవర్గాల జనసంక్షేమానికి అమూల్యమైన పథకాలను అమలుపరచిన అరుదైన పాలకుడు మాన్యశ్రీ ఎన్.టి. రామారావు నాకు ప్రాతఃస్మరణీయులు. నాకు మొట్టమొదటిసారిగా మంత్రి పదవిని ఇవ్వటమేకాక, ఎనలేని ప్రాధాన్యత ఇచ్చి తన అమెరికా పర్యటన సమయంలో ఒక నెలపాటు తన స్థానంలో ఇన్‌ఛార్జ్ ముఖ్య మంత్రిగా నన్ను నియమించి, నాపట్ల మరువలేని ఆదరాభిమానాలను, గౌరవ విశ్వా సాలనూ చూపిన మహానేత ఎన్.టి.ఆర్.గారి మాననీయ సౌజన్యానికి కృతజ్ఞతా స్వాంతుడనై నా ఈ పుస్తకాన్ని అంకితం ఇస్తున్నాను.

– చేగొండి వెంకట హరరామ జోగయ్య



## దాసరి నారాయణరావు

ప్రముఖ సినీ దర్శకులు
మాజీ కేంద్ర మంత్రివర్యులు

# నేనెరిగిన 'హరిబాబు'

నేను చదువుకునే రోజుల్లో బాగా విన్న పేరు 'చేగొండి హరిరామజోగయ్య' గారు. అప్పట్లో పశ్చిమగోదావరి జిల్లా అంతా మార్మోగిన పేరు. దానికి కారణం రెండు రాజకీయ వర్గ సింహాల మధ్య పశ్చిమ గోదావరి జిల్లా – జిల్లా పరిషత్ అధ్యక్షుడిగా విజయభేరి మ్రోగించడం.

ఆ తర్వాత నాకూ ఆయనకూ వ్యక్తిగత పరిచయమే తప్ప భావాలు పంచుకునేంత పరిచయం లేదు. తర్వాత క్రమంలో 1983లో ఎన్.టి. రామారావుగారు 'తెలుగుదేశం' పార్టీ స్థాపించి, ఎన్నికలకు అభ్యర్థులను నిర్ణయిస్తున్న చివరి రోజున హరిరామజోగయ్య గారు అప్పట్లో హైదరాబాద్‌లో నేనుంటున్న అన్నపూర్ణా హోటల్లో నన్ను కలిసారు. అప్పటివరకూ కాంగ్రెస్ పార్టీలో ఉన్న ఆయన ఏ కారణం చేతనో టిక్కెట్టు నిరాకరించబడడంతో తెలుగుదేశంలో చేరాలనే ఆలోచనలో ఉన్నారు. ఆయన ఆలోచన ఆ సమయంలో చాలా మంచి నిర్ణయమని నాకు అనిపించింది. కారణం అప్పుడున్న పరిస్థితుల్లో కాంగ్రెస్ గెలిచే అవకాశాలు లేవు. తెలుగుదేశం పార్టీకి హరిరామజోగయ్యగారి లాంటి జిల్లా మీద పట్టు ఉన్న సమర్థుడైన నాయకుడి అవసరం ఉంది. రామారావు గారిని కలవమని జోగయ్యగారికి చెప్పాను. రామారావుగారు ఆ స్థానానికి ఒక సమర్థుడు దొరికినందుకు వెంటనే బి.ఫారమ్ ఇవ్వడం, ఆయన నామినేషన్ వెయ్యడం చకచకా జరిగిపోయాయి. ఎలక్షన్‌లో ఆయన నెగ్గారు. ఆ తర్వాత తెలుగుదేశం పార్టీ నుంచి రాష్ట్ర మంత్రిగా ప్రమాణస్వీకారం కూడా చేసారు. ఆ సమయంలో నిజాయితీపరుడిగా చాలా మంచి పేరు తెచ్చుకున్నారు.

ఆ తర్వాత రాజకీయ పరిణామాలు మారడం, పార్టీల్లో మార్పు జరగడం నేపథ్యంలో 2004లో నేను కాంగ్రెస్ రాజ్యసభ సభ్యుడిగా, ఎన్నికల ప్రచార కమిటీ ఛైర్మన్‌గా ఉండగా జోగయ్యగారిని తిరిగి కాంగ్రెస్‌లోకి రమ్మని ఆహ్వానించాను. నా ఆహ్వానం మేరకు ఆయన కాంగ్రెస్‌లోకి రావడం జరిగింది. అయితే కొన్ని రాజకీయ కారణాల వల్ల ఆయనకు ఎమ్.ఎల్.ఎ. టిక్కెట్ ఇవ్వలేని పరిస్థితి ఏర్పడింది. అప్పుడు

నర్సాపురం పార్లమెంట్ సభ్యునిగా పోటీ చెయ్యమని ఆయనను కోరాను. ఆయన పోటీ చెయ్యడం, అఖండ విజయం సాధించడం జరిగింది. అందరూ కోట్లాది రూపాయలు ఖర్చుపెట్టి ఎమ్.పి.లు అయితే ఒక్క రూపాయి కూడా ఖర్చు పెట్టకుండా పార్లమెంట్‌కు ఎన్నికైన ఘనత ఒక్క హరిరామజోగయ్య గారికే దక్కింది. ఆ తర్వాత మా మధ్య సమాచార లోపం వల్ల కొన్ని వివాదాలు జరిగినా మా స్నేహం మాత్రం చెదరలేదు.

రాజకీయాలలో పరిచయం ఉన్న ఏ రాజకీయ నాయకుడైనా హరిరామ జోగయ్య గారిని ఒక గొప్ప రాజకీయ విశ్లేషకుడిగా గుర్తిస్తారు. ఆయన చెప్పే విశ్లేషణలో నిబద్ధత ఉంటుంది. విజ్ఞత ఉంటుంది. జనం నాడి ఉంటుంది. అందుకే 60 సంవత్సరాలుగా విజయవంతమైన రాజకీయ నాయకుడిగా కొనసాగగలిగారు. బహుశా ప్రస్తుత రాజకీయ నాయకుల్లో ఇంత అనుభవం, ఇన్ని పదవులు పొందిన వారు మరొకరు లేరనుకుంటాను. ఆయన కొన్ని సందర్భాలలో పార్టీలు మారారు. కానీ మారిన ప్రతిసారీ ఆయన వాదంలో నిజాయితీ ఉంది.

జోగయ్యగారు తను ఎదగడమే కాకుండా ఎంతోమంది శిష్యుల్ని సంపాదించు కున్నారు. ఆయన మాట, ఆయన విమర్శ కటువుగా ఉంటుంది. ఆ కఠినత్వం కొందరు నాయకులకు నచ్చదు. నచ్చని వారితో సర్దుకుపోగల మనస్తత్వం ఈయనకు లేదు. కాబట్టే ఇన్నిసార్లు పార్టీ మారాల్సి వచ్చిందని నా అభిప్రాయం.

జోగయ్యగారి అరవై సంవత్సరాల రాజకీయ జీవితాన్ని అభినందించడమే కాదు, పాలకొల్లు వాసిగా గర్వపడుతున్నాను.





## కోడి రామకృష్ణ
ప్రముఖ సినీ దర్శకులు

# శ్రేయోభిలాషి ఉత్తరం

నిజం నిప్పులాంటిది కాదు మనల్ని మనం చూసుకొనే అద్దం లాంటిది. అదే శ్రీ హరిరామజోగయ్య గారు వ్రాసిన మీరు చదవబోయే ఈ పుస్తకం.

హరిబాబుగారు పాలకొల్లులో నేను చదువుకొనే రోజుల్నించి తెలుసు. జిల్లా పరిషత్ ఛైర్మన్‌గా ఆయన అంటే ఆ ప్రాంతం అంతా చాలా క్రేజ్. మా పాలకొల్లు నియోజకవర్గం ఎమ్.ఎల్.ఎ. గా చాలా మంచి పేరు. ఆ పార్టీ, ఈ పార్టీ అనే తేడా లేకుండా అందర్నీ కలుపుకుపోవడం, సూచనలు, సలహాలు ఇవ్వడం, చాలామంది రాజకీయవేత్తల్ని ఆయన శిష్యుల్ని చేసింది.

నిజాన్ని నిర్భయంగా చెప్పడం, ఏదయినా ఇది తప్పని ఆయన భావిస్తే ఎవరు ఏమనుకుంటారు, ఎవరు ఎదురుతిరుగాతారు అనే జంకు లేకుండా నిజాన్ని నిర్భయంగా కుండబ్రద్దలు కొట్టినట్లు విశ్లేషించే రాజకీయ విప్లవ దూర్వాసుడు. లౌకికం, పదవుల కోసం ఆరాటపడడం, రాజకీయ ఆర్జన ఆయన నిఘంటువులో లేని పేజీలు.

ఆయన ఏం చేసినా, ఏ మార్పు వైపు అడుగేసినా, ఎంత ఆవేశ నిర్ణయం తీసుకున్నా ఎందుకు ఇలా చేసారని రాజకీయవర్గాలు, కార్యకర్తలు, సామాన్యప్రజలు, కేంద్రనాయకులు ప్రశ్నిస్తే ఇందుకు అని సామాధానం చెప్పి అవుననిపించగల 'మిస్టర్ క్లీన్'.

ఎవరికి ఏ సమస్య వచ్చినా ఆయనకు చెప్పుకుంటే పరిష్కారం దొరుకు తుందని నమ్మదగిన స్నేహపాత్రుడు. రాజకీయ చతురుడు చెన్నారెడ్డిగారు, పెద్దాయన నందమూరి తారకరామారావుగారు కూడా హరిబాబుగారి పెద్దరికానికి పెద్దపీత వేసారు అంటే ఇదే కారణం.

హరిరామజోగయ్యగారు మంచి అభిరుచిగల సినీ నిర్మాత. రజనీకాంత్, శ్రీమతి సరిత లాంటి ఎంతోమందిని తెలుగు తెరకు పరిచయం చేసిన నిర్మాత.

ఆయన శ్రీమతి జమునతో నిర్మించిన 'బంగారుతల్లి' సినిమా తెలుగు చలనచిత్ర రంగానికి గర్వకారణం.

నా దర్శకత్వంలో హరిబాబుగారు నిర్మించిన 'దేవుళ్ళు' సినిమా ఎప్పటికీ ఒక సంచలనం. తల్లిదండ్రులకు కనువిప్పుగా, పసిపిల్లల తెగింపుగా, భక్తులకు ఓ మహా తీర్థయాత్రగా ఆ సినిమా గురించి ఇప్పటికీ చెప్పుకుంటున్నారంటే, ఆంధ్రరాష్ట్రం నలుమూలలా ఆ పాటలు నిత్యనూతనంగా నేటికీ వినబడుతున్నాయంటే హరిబాబు గారి అభిరుచే కారణం.

ఆయనలో మరో విశేషం ఆయన గొప్ప 'డాగ్ లవర్'. అందుకే ఈ రోజుల్లో ఏ నిర్మాతా చేయని సాహసం ఒక కుక్కను హీరోగా 'టామీ' అనే సినిమా తీసి, పేరు తెచ్చుకొని తన మూగజీవ ప్రేమకు అంకితం ఇచ్చారు.

హరిరామజోగయ్యగారికి అందరూ శిష్యులూ, మిత్రులే. అందుకే ఈ పుస్తకాన్ని స్పోర్టివ్‌గా తీసుకుని, ఓ శ్రేయోభిలాషి మీకు రాసిన ఉత్తరంగా చదవండి. అలా చదివితే హరిబాబుగారి గురించి, మీ గురించి, చాలామంది గురించి, సమకాలీన రాజకీయ యక్షప్రశ్నల గురించీ చాలా విషయాలు తెలుస్తాయి.

హరిబాబుగారు ఎప్పటికీ ఓ రాజకీయ పెద్దబాలశిక్షలా వుండాలని, ఉంటారనీ నా ఆకాంక్ష.

# విషయసూచిక


కుటుంబ నేపథ్యం – నాకు ఉత్తేజం ..... 9

భావాలకు బీజం ..... 11

రాజకీయాలకు నాంది – ప్రస్థానం ప్రారంభం ..... 13

నిబంధనల పట్ల నిబద్ధతకు బీజం ..... 15

గ్రామ రాజకీయాలు ..... 17

పంచాయితీ రాజ్యంలో ప్రవేశం ..... 20

1962 సార్వత్రిక ఎన్నికలు ..... 23

వర్గ రాజకీయాలు ..... 25

జిల్లాపరిషత్‌కు మధ్యంతర ఎన్నిక ..... 29

సాధించిన అభివృద్ధి కార్యక్రమాలు ..... 32

జెడ్పీ పీఠంపై మరలా బాపినీడు ..... 34

శాసనసభ – ఆదిపర్వం ..... 36

ప్రత్యేకాంధ్ర ఉద్యమం ..... 38

మండలి ఎన్నికలలో మనవాళ్లు ..... 40

1978 ఎన్నికలు – కాంగ్రెస్‌లో చీలిక ..... 43

తెలుగుదేశంలో నా ప్రవేశం ..... 46

మొదటిసారి మంత్రిపదవి ..... 50

1984 ఆగస్ట్ – నాదెండ్ల సంక్షోభం ..... 53

రెండవ కేబినెట్‌లో హోమ్ మినిస్టర్‌గా ..... 57

ఎన్.టి. రామారావుగారితో విభేదాలు ..... 61

1985 ఎన్నికలు ..... 65

విజయవాడలో విజయవంతంగా మహానాడు... ..... 67

కాపునాడు – కలతలు ..... 71
శీనయ్య సేనతో ..... 74
రెండవసారి చెన్నారెడ్డి ..... 76
రాజశేఖరరెడ్డితో వైరుధ్యం ..... 78
చేజారిన పి.సి.సి. అధ్యక్ష పదవి ..... 81
కాంగ్రెస్ టికెట్ నిరాకరణ – బి.జె.పి.లో చేరిక ..... 82
2004లో పార్లమెంటుకు ..... 84
కాపునాడు ప్రతినిధుల రాక ..... 87
ప్రత్యేకాంధ్ర ఉద్యమం ..... 89
అభివృద్ధి కార్యక్రమాలు ..... 92
వై.ఎస్.ఆర్.తో వైరుధ్యం ..... 93
మరోసారి కాంగ్రెస్ నుండి నిష్క్రమణ ..... 97
ప్రజారాజ్యంతో సరిగా సాగని ప్రయాణం ..... 100
వై.ఎస్.ఆర్. కాంగ్రెస్‌లో కొన్నాళ్లు ..... 105
ఏ పార్టీ పరిస్థితి మెరుగు? ..... 109
పవన్ వ్యవహారశైలి – ఒక విశ్లేషణ ..... 110
ప్రస్తుత ప్రభుత్వాలు – ఒక విశ్లేషణ ..... 113
నేనెరిగిన నాయకులు – వారికి నా మార్కులు ..... 125
నా గురించి కొన్ని... మీతో... ..... 126
కృతజ్ఞత ..... 165
**మధుర జ్ఞాపకాలు** (ఫొటోలు)
నేను – నా కుటుంబం ..... 1
నేను – నా రాజకీయ జీవితం ..... 129
నేను – నా సినీ ప్రస్థానం ..... 157

మధుర జ్ఞాపకాలు

# నేను - నా కుటుంబం




తాతగారు చేగొండి రామజోగయ్య,
నానమ్మ శ్రీమతి ప్రకాశమ్మ గార్లు

తల్లిదండ్రులు చేగొండి నారాయణస్వామి,
శ్రీమతి కమలమ్మ గార్ల పెళ్లి ఫొటో

మేనమామ బోనం వెంకటరామదాసు,
వారి సతీమణి శ్రీమతి సీతాయమ్మ గార్లు

మేనమామ బోనం వెంకటరామదాసు
గారితో








చిన్ననాటి ఫొటోలు

మొగల్తూరు సమితి అధ్యక్షునిగా ఉన్నప్పుడు



జిల్లా పరిషత్ ఛైర్మన్‌గా ఉన్నప్పుడు





మాతృమూర్తి శ్రీమతి కమలమ్మతో...

కుమారులు - శేషు వెంకట నారాయణస్వామి, వెంకట నారాయణరావు, విజయ వీరవెంకట సత్యనారాయణమూర్తి, సూర్యప్రకాష్, వెంకట రామదాసులతో...



**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/Aravai+Vasanthala+Na+Rajakeeya+Prasthanam**

* * *